వరలక్ష్మి

వేదుల శకుంతల

పది గంటలవేళ !

రిక్షాలు సైకిళ్లు బస్సులు కాలినడకలవాళ్లు ఒకటే తీర్థ ప్రజ ! అందరికీ తొందరే.

క్షణం తీరికలేని ఈ మనుష్యులందరిలో - ఎందరో స్వార్థపరులు— కొందరు ఉపకారస్థులు. రంగురంగుల చీరలు ... గొట్టం ప్యాంట్లు ... గళ్ళ బుష్ కోట్లు! ఖాదీ లాల్చీలు !

కళగా పులగంగా ... కుమ్మరించిన కూరగాయల్లాగ పొట్టి ... పొడుగు — సన్నం...లావు —రకరకాల మనుష్యులు. వెంట్రుకల వాసిలో ప్రమాదాన్ని తప్పించుకోగల్గే అదృష్టవంతులు ... రేపటిని గూర్చి ఆలోచించక్కర్లేని నిరాశావాదులు ! !

ఎంద రెందరో కన్పిస్తున్నారు ఆ కిటికీ నుంచి. అందుకే వాలుకుర్చీలో కూర్చుని గంటకుపైగా అలా బయటి ప్రపంచాన్ని చూస్తూ కూర్చుంది, వరలక్ష్మి.

ఎదురింట్లో క్రింది వాటాలో—కిటికీ ప్రక్కనుంచుని వల్లభరావు చూస్తున్నాడు వరలక్ష్మిని !

బిగించి వేసుకున్న జడ...పెద్ద బొట్టు ...కళ్ళనిండుగ కాటుక...ఆ కళ్ళల్లో దాగిన నిర్లిప్తత...అతన్ని కదిలించేస్తు న్నాయి. (!)

వారం రోజుల క్రితం ఆ ఇంటి కిటికీ తలుపులు మూసివుండేవి. కిటికీ వూచల మీద పేరుకుపోయిన దుమ్ము మూలలకి పట్టిన బూజులు ఓ శుభ ముహూర్తాన దులపబడ్డాయి. ఎవరో ఆ ఇంట్లో దిగుతారని తెలుసుకున్న రోజున...

వాళ్ళకి వరలక్ష్మిలాంటి అందమైన పెళ్ళికాని ఆడపిల్ల వుంటుందని ఊహించలేదు. రెండు రోజులనుంచి ఆ అమ్మాయి ఆ కిటికీ దగ్గర కూర్చోడం చూసేక ... వల్లభరావుకి బోలెడంత సానుభూతి...మరేదో అనుభూతి లాంటివి కలగడం ప్రారంభించేయి. ఆ అమ్మాయి పేరు వరలక్ష్మి అని మాత్రం తెలుసుకోగల్గేడు. ఆ క్షణం నుంచే అతని మనస్సులో ఆ అమ్మాయిని ఓదార్చడం మొదలెట్టేడు.

'వరం నువ్వలా చూడకు. నాకు చాలా బాధగ వుంది. నీలాంటి పెళ్ళికాని ఆడపిల్లలందరూ అలాగే చూస్తారు జాలిగ! మీ నాన్న కట్నం ఇచ్చి పెళ్ళి చేయలేడనే గదూ ఆ దీనమైన చూపులు ... అవును అంతులేకుండా కట్నాల రేటును పెంచుకొస్తున్న తల్లి దండ్రులకి భయపడే పిరికి సన్నాసిరావులు నీలాంటివాళ్ళ దీనాలాపనలు అర్ధం చేసుకోలేరు. నీ మూగబాధ వినపడదు. వినిపించినా అమ్మా నాన్నల మాటని అతిక్రమించలేరు. కాని నాకు ఆ గొడవలేమి లేవు. నేను స్వతంత్రుణ్ణి. ఉన్న ముసలి మేనత్త అక్కయ్యదగ్గర వుంది. నా భవిష్యత్తుకు అడ్డుపడగల సమర్ధురాలు కాదు. అందుచేత నేను మీ నాన్నగారితో మాట్లాడుతాను. బాధపడకు వరం! నేనున్నాగ? ఒక్కసారి ఇలా నా కిటికీవైపు చూడు నీకే తెలుస్తుంది. ఎంతసేపలా రోడ్డునే చూస్తావు? ఒక్కసారి ఇటు...నావైపు చూడు...'

'నాన్నా ఈ పరికిణీ కట్టుకోనా?' నాల్గేళ్ళ చిట్టి వల్లభరావు చెయ్యి లాగేసరికి ఊహలు చెదిరి వాస్తవంలో పడ్డాడు.

రెండేళ్ళ క్రితం భార్యపోయిన వల్లభరావు ఇద్దరు పిల్లలతో చేసుకోవడం ఎంత ఇబ్బందో అనుభవ పూర్వకంగ తెలుసుకున్నాడు. ఎప్పటి కప్పుడే మేనత్తని రమ్మని రాయాలనుకుంటు మళ్ళీ ఆవిణ్ణి శ్రమపెట్టడ మెందుకని వూరుకునేవాడు. మరొక ఆడదక్షత ఎంతో అవసరమని తెలుసు. తను సిద్ధంగానే వున్నాడు. కట్నం ఇచ్చుకోలేని ఆడపిల్లల తండ్రులమీద ఈ మధ్య విపరీతమైన జాలి కల్గుతోంది. అందునా ఎదురింట్లోనే తటస్థపడే సరికి మరీ తట్టుకోలేక పోతున్నాడు!

'చూడు వరం. రెండో పెళ్ళివాణ్ణి కదా అని సంశయించకు. బోలెడన్ని బాధ్యతలున్న మొదటి సంబంధపు పెళ్ళికొడుకు కన్న వేయిరెట్లు నయం. పెళ్ళి కెదిగిన ఆడబడుచులు, చదువుకొచ్చిన మరుదులు—సాధించే అత్తగారు, నీ కుండరు. నానా పాట్లుపడి కట్నాలిచ్చి చేసే సంబంధాలలో నిజానికి అవే వుండేవి. సుఖం వుందా చెప్పు? మీ నాన్న ఏ తిప్పలు పడక్కర్లేదు. నువ్వు అలా దిగులు పడక్కర్లేదు. నేను మీ నాన్నతో మాట్లాడేస్తాను...'

'నాన్నా అన్నం తిందామురా నాన్నా'—బాబు కూడా పిల్చేసరికి వల్లభరావు కిటికీ వదలి వంటింటివైపు కదిలేడు. కదుల్తూ 'వరం, త్వరగా నీవు ఈ బాధలన్నీ తీసుకోవాలి మరి'—అనుకున్నాడు.

సరిగ్గా ఆ సమయంలోనే పై అంతస్థులో బాల్కనీలో నుంచునివున్న అన్నపూర్ణమ్మ—ఆ ఇంటి యజమానురాలు—వరలక్ష్మి కూర్చున్న కిటికీవైపు చూసింది.

'కొత్తగా దిగారు కాబోలు. అమ్మాయి చక్కగ వుంది. పెళ్ళి కావల్సిన పిల్లే! బోసి మెడ తెలుస్తూనే వుంది. అబ్బో?! ఆడపిల్ల పెళ్ళి, అందునా మధ్యతరగతి కుటుంబీకుల్లాగే వున్నారు—ఎన్ని పాట్లు పడాలి?...అందం చందం కొలమానం కాదు ఈ రోజుల్లో—కోరిన కట్నం ఒక వైపు, పిల్లవాడి నొకవైపు వుంచి త్రాసు సమంగ తూగితేనే ఆడపిల్ల మెళ్ళో తాళి బొట్టు పడేది! హూఁ! బాగా ఈడువచ్చిన పిల్లలాగానే వుంది. సరిగా కనిపించటంలేదు కాని ఎత్తరిగానే వుంటుంది...'

అన్నపూర్ణమ్మ దృష్టి మరల్చి రోడ్డు చివరదాకా చూసింది. ఎక్కడా కొడుకు వస్తున్న జాడ కన్పించలేదు. అంత భారీ మనిషి—ఎంతో క్రుంగిపోయినట్టు నిట్టూర్చుకుని మరొకసారి వరలక్ష్మిని చూసి లోపలికి వెళ్ళింది. వెళ్ళి హాల్లో సోఫాలో కూర్చుని కళ్ళు మూసుకున్నది.

అన్నపూర్ణమ్మ ధనవంతురాలు. చేయెత్తు మనిషి. ఠీవి దర్పంగల నిండైన అందం. ఒక్కగా నొక్క కొడుకు రాజా. ఎంతోముద్దు ముచ్చట్లలో పెరిగిన రాజాకు లేని దురలవాటు లేదు. వివాహ ప్రయత్నం జరుగుతుండగానే తండ్రిపోయేడు. రాజాకు స్వేచ్ఛ ఎక్కువైంది. పిల్లనివ్వడానికి సిద్ధపడ్డ వాళ్ళు వెనక్కి తగ్గేరు. రాత్రిళ్ళు త్రాగి వచ్చేవాడు. ఒక్కోసారి ఆ రావటం మానేసేవాడు. అన్నపూర్ణమ్మ కొడుకు బెంగతో చిక్కి శల్యమవుతోంది.

రాత్రినుంచి ఇంటికిరాని కొడుకును గూర్చి తల్చుకుంటూ కళ్ళుమూసుకుంటే ...అప్పుడే చూసి వచ్చిన వరలక్ష్మిరూపం లీలగ కన్పించింది. 'ఆ అమ్మాయైతే వాణ్ణి దారిలో పెట్టగల్గుతుంది. పైపై కట్నం ఇచ్చుకో అక్కర్లేదని చెప్తే... ఆ పిల్ల తండ్రి ఎంత సంతోషిస్తాడో! ఆ అమ్మాయిని చూస్తే రాజా తప్పకుండా ఒప్పుకుంటాడు. ఆ పిల్ల తండ్రిని పిలిపించి ఒక్కసారి మాట్లాడితే...సంగతి వింటే అతను ఎంతలా పొంగిపోతాడో!? కాదూమరీ? రాజా తాహతుకు సరితూగే వాళ్ళేనా? వాడు ఇలా తయారవబట్టి తను అంతస్థు దిగి రావల్సి వస్తోంది. క్రిందమెట్టు మీదున్న సంబంధమైతే తమకి నయం. వాణ్ణి సరిఐన దారిలో పెట్టగల్గుతుంది...'

అన్నపూర్ణమ్మ కళ్ళుతెరచి టేబుల్ మీదున్న గడియారం వంక చూసింది. గంట పదకొండు చూపెడుతోంది. కాని రాజా రాలేదు. గడియారం ప్రక్కనే ఫ్రేంలో బిగించిన రాజాఫోటో నవ్వుతోంది. ఆఫోటో ప్రక్కన కిటికీవెనుక కూర్చున్న వరలక్ష్మి రూపాన్ని అమర్చుకుని — తృప్తిగా గాలి పీల్చుకున్నది. అన్నపూర్ణమ్మ.

తొమ్మిదిగంటలనుంచి పదకొండు గంటలదాకా కిటికీ ప్రక్కన వాలు కుర్చీలో కూర్చున్న వరలక్ష్మికి కొంచం చికాకు లాంటిది కల్గింది. నడుం నొప్పి తీరేదాకా వళ్ళు విరుచుకుని, బద్ధకంగా ఆవులించి వంటింట్లో వున్న తల్లి దగ్గరకి నడిచింది.

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

చేతి గడియారం

రు 6/—లకు మాత్రమే



5 జ్యూయల్సుగల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు.6/-లకే మా చెయిన్ పద్ధతి ప్రకముద్వారాపొందండి. పోస్టేజి రు 1.15 అదనం. షరా మా హనిమూన్ సెంట్ వ్యాపారాభివృద్ధికై యీస్కీము ప్రవేశపెట్టబడింది. ఇష్టంలేనివారికి డబ్బు వాపసు చేయబడును.

SWISS WATCH TRADING CO
P.B. 87 (APT) Jullundur City

ఏజెంటు కావలెను

30% కమిషన్‌మీద ప్రఖ్యాత "ఎస్కార్ట్" 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు, కాంపిలు ట్రాన్సిస్టర్ కై నేడే వ్రాయండి.



JAPCO, (APWM-27)
P.O. Box 1382, Delhi—6.

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌పాషా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, కొన్నిరోజులోనే సమూలంగా నాశనం చేయు ... ది. ఉచితంగ ఒక పాకెట్ మందు ఇవ్వబడును. నకిలీచూచిమోసపోకండి

Western India Co. (V. N.)
P. O. Katri Sarai (Gaya)

వరలక్ష్మి

వంటంతా పూర్తి చేసుకుని మధ్యాహ్న ఫలహారానికి పిండి కలుపుతున్న సత్యవతమ్మ కూతుర్నిచూసి 'నీవు తినేయరాదుటే వాళ్లకోసం ఎంత సేపు చూస్తావు?'— అన్నది.

'సరే ఐతే పెట్టు'— అన్నది వరలక్ష్మి ఇష్టం లేకపోయినా.

అందరితో కలసి తినాలని సరదాగా వున్నా తల్లి ముందు చెప్పలేక పోయింది. పెరట్లో పంపుదగ్గర కాళ్లు కడుక్కొందుకు వెళ్లింది.

బాదంచెట్టున్న వాగాలో వెంకటలక్ష్మి తొంగి తొంగి చూసింది వరలక్ష్మిని. బాగా ఎత్తరిగా, తగిన వొళ్లుతో పొందికగ వున్న వరలక్ష్మిని చూడగానే 'ఎంత బాగుందో?' అనుకుంది.

'ఇంకా పెళ్లికాలేదుట! అందుకేమరి తెలుస్తూనే వుంది. ఆకళ్లలో దిగులు, నిర్సం గుబులు...(!)'

'నిజమే మరి? ఇరవైయేళ్లూనా వుంటాయి కదా! పెళ్లి పెటాకులు లేవుగ? దిగులుగా వుండకపోతే కళకళ లాడుతుం దేమిటీ?'

పంపుదగ్గర కాళ్లు కడుక్కుంటుంటే మోకాళ్లవరకు కనుపిస్తున్న వరలక్ష్మి కాళ్లు నాజూగ్గా తెల్లగ అరటిదూటల్లాగ కనిపించేయి. ఒక్కొక్కడుగు వేసుకుంటు వెళ్లిపోతూవుంటే — అయసేస్తున్నట్టున్న ఆ బారుజడ — అచ్చం సినిమాలో నాట్యసుందరిలా ముచ్చట గొలిపాయి.

అప్రయత్నంగ తన కాళ్లవైపు చూసుకుంది వెంకటలక్ష్మి.

ఇంకా మడిబట్ట విప్పలేదేమో— వంటలో వున్నప్పుడు పనితొందరలో తుడుచుకున్న నూనెమరకలు, సగం తడి, అక్కడక్కడా పసుపు, నలిగి అంచులు ముడుచుకుపోయి రంగు వెలిసిపోయిన చీర కచ్చాకట్టు — పిక్కలదగ్గర గోక్కున్నప్పుడు రేగిన తెల్లనిపొట్టు చారికలు, గీరలు—పాదంనిండా పసుపు అరకాళ్లల్లో పగుళ్లు అక్కడక్కడ రక్తం చిమ్మిన గుర్తులు...

సిగ్గుపడి గభాల్న ఇంట్లో కెళ్లిపోయింది.

'బాగుంది మరి సంసారం, పిల్లలు, భర్త వీళ్ళందరివి చూసుకుంటుంటే అంత నాజూగ్గా వుండటానికి వీలుంటుందేమిటి? రేపు తనకు పెళ్లైతే ఇంత శృంగారంగా కులుకగలదా? అయ్యోరాత, అదిలేకేగా ఆ అమ్మాయి దిగులంతా! ఆ ఈడుకు నేనప్పుడే బుజ్జిని, నానిగాణ్ణి కన్నాను. పాపం ఇంకా పెళ్లీ లేదు. అసలు ఆ ప్రయత్నాలూ లేవు (ఉన్నట్టు కనిపించలేదు!) అయినా కట్నాలు ఇచ్చుకోలేక ఎంతెంత వాళ్లు పిల్లల్ని ఇలా చెట్లల్లా ఎదగబెట్టేస్తున్నారు. ఆ తల్లి తండ్రులకి మాత్రం బాధ అనటం వుండవేమిటి?!— పోనీ తన తమ్ముడికి చేసుకుంటే!—

'పిల్ల భేషుగ్గానే వుంది. కట్నం ఏదో శక్తికి మించిపోకుండా తీసుకుంటే సరి... వాడు స్కూల్ ఫైనల్ ప్యాసై నూటా యాభై సంపాదించుకుంటున్నాడా, బొత్తిగ కట్నాలు లేకపోతే ఏం బాగుంటుంది? చిలకా గోరింకల్లా వుంటారు. వాడు కాస్త లావన్న మాటేగాని ఎర్రగ వుంటే దొరలాగుంటాడు! నా మాటంటే వాడికి, అమ్మకి నాన్నకి ఎంతో గురి.

ఎలాగో ఈ పెళ్లి జరిపించేస్తే...ఈ పిల్ల, ఆ తల్లి తండ్రులు ఎంత ఐదై పోతారూ? నేనంటే ఎంత గౌరవం చూపిస్తారు? మరి కాదా?! ఈనాడు ఇంత దీనంగా చూస్తున్న ఈ పిల్లే రేపు నా మరదలైతే...ఎంత కళకళలాడిపోతుంది?!... ఎంతైనా ఆడపిల్ల అత్తారింట్లోనే సుఖపడాలి...' పాతికేళ్ల వయస్సులో నల్గురు పిల్లల తరువాత మళ్లీ నెల తప్పిన వెంకటలక్ష్మి సంసార సుఖం ఎరగని కన్నెపిల్ల మీద జాలిపడుతోంది.

* * *

మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక టాక్సీ ఆగింది, వరలక్ష్మి వాళ్లింటి ముందు. అందులో నుంచి ఫుల్ సూటులో వున్న ఒక వ్యక్తి సూటుకేస్ చేతపట్టుకుని దిగేడు. టాక్సీ చార్జి ఇచ్చేసి ఇంట్లోకెళుతున్న అతని చుట్టూ వరలక్ష్మి తమ్ముళ్లు మూగేరు! 'బావ వచ్చాడే అమ్మా' అంటూ.

వల్లభరావు ఆ సమయంలో ఆఫీసులో ఆఫీసర్ చెప్పిన అర్జెంటు ఫైళ్లు చాలా అర్జెంటుగా చూస్తున్నాడు. అతని కిటికీ తలుపులు మూసి వున్నాయి. కాళ్లు కడుక్కుందుకు నీళ్లిచ్చి 'ఉదయమే వస్తావని ఎదురుచూసేము' అన్నది సత్యవతమ్మ.

'అవే రాపేవనుకో. రాలేకపోయాను

అత్తయ్యా' అన్నాడు ప్రసాదు. ప్యాంటు ఒక చేత్తో పైకి పట్టుకుని కాళ్ళు కడుక్కుంటూ 'మామయ్య స్టేషన్‌కి వచ్చాడేమిటే?' అన్నాడు.

'నేను ఒక్కణ్ణే కాదు ఈ పిల్లలూ వచ్చారు చూసి చూసి విసిగెత్తి చక్కా వచ్చాం' అన్నారు నారాయణరావుగారు.

సత్యవతమ్మ నవ్వి 'మా మాటకేం గాని —అంటూ గుమ్మంవైపు చూసి—అది ఇవాళ ప్రొద్దుటనుంచి ఆ గదిలో కిటికీ దగ్గర అతుక్కుపోయింది' అనేసి వంటింట్లోకెళ్ళింది కాఫీ తేవడానికి.

గదిలో వరలక్ష్మికి తల్లిమీద కోపం ముంచుకొచ్చింది—ఛ, ఏమిటో అలా చెప్తే ఏంబాగుంది ఇందరిలో!

గదిలోకి వచ్చి చిలిపిగ నవ్వేడు ప్రసాదు 'నిజమా!' అన్నట్టు.

మొగ్గలా ముడుచుకుపోయి రెండు చేతుల్లో ముఖం దాచుకున్నది వరలక్ష్మి.

దగ్గరగావచ్చి చెవిదగ్గర వంగి మెల్లగ అన్నాడు.

'నువ్వు ఇప్పుడు చదువుకున్న అల్లరి పిల్లలా లేవు...అచ్చమైన పెళ్ళికూతురు. నాకోసం...నారాకకోసం ఎదురుచూసే ప్రేమమూర్తిలాగున్నావు. నాకీ అనుభూతి ఎంత బాగుందో తెలుసా? ఇంకెంత మళ్ళీ వారంలోనేగా?'... చేతులు తీసేడు ముఖం మీద నుంచి—

వరలక్ష్మి కళ్ళల్లో వింత వెలుగు! మెరపు! సిగ్గు!...

పాపం వెంకటలక్ష్మి వేవిళ్ళ బాధతో తిన్నదంతా వాంతిచేసుకుని, ఏడాది పిల్లని పక్కలో వేసుకుని నీర్సంగ నిద్రపోతోంది. కలలో తల్లిని తండ్రి తమ్ముణ్ణి ఒప్పిస్తోంది, పెళ్ళికి. వరలక్ష్మి దీనపు చూపులకు కలలో కదలిపోతోంది!

రెండురోజుల తరువాత నారాయణరావుగారు శుభలేఖలు ఇవ్వడానికి అన్నపూర్ణమ్మగారి మేడమెట్లు ఎక్కేరు.

ఆ సమయానికి ఆవిడ గదిలో మంచం మీద కొడుక్కి పట్టీలు, మర్దనాలు చేయడంలో వుంది. మూడురోజుల క్రితంనుంచీ ఇంటికిరాని రాజా క్లబ్‌లో పేకాడి బాగా తాగి, ఎక్కడెక్కడో తిరిగి. (!) ఎవర్నో నోటికివచ్చిన బూతులు తిట్టేస్తే వాళ్ళు చిత్తుగ చావగొట్టి కాలవప్రక్కన పారేసేరు. తెలిసినవాళ్ళు 'పాపం' అని ఇంటికి చేర్చేరు.

'నీకెంత ఖర్మ పట్టిందిరా రాజా'—అని ఆవిడ వాపోతూ కొడుకు శరీరం మీద తేలిన దద్దుర్లు రక్తం చిమ్మిన చారికలు చూసుకుంటూ చేతితో నిమురుతూ ... కన్నీటి పొరల్లో రెప్పలార్చుకుంటోంది.

శుభలేఖ చూసింది.

వరలక్ష్మి బి. య్యేను ప్రసాదు ఎమ్. యస్‌సి. కిచ్చి తిరుపతిలో పెళ్ళి! సోఫాలో నీర్సంగ జార్లబడి 'కట్నం ఎంతిస్తున్నారు' అన్నది.

నారాయణరావుగారు నిండుగ నవ్వేరు.

'కట్నం ఏమిటండీ? వాడు మా మేనల్లుడే. పుట్టినప్పట్నుంచీ అనుకుంటున్న సంబంధమే! ఆ మధ్య మా అక్కయ్య వేళాకోళానికి 'ఒరేయ్ ప్రసాదు ఈ చదువుకున్న కోడలు నాకొద్దురా' అందిట!— 'అయితే నేను జన్మంతా బ్రహ్మచారిగ వుండిపోనా?'— అన్నాట్ట వీడు. అదంటే వాడికి అంత ప్రేమ! అమ్మాయికి అంతేననుకోండి. ఆఁ! మరి వస్తా చాలా పనులున్నాయి' — ఆయన మెట్లు దిగి వెళ్ళిపోతూంటే అన్నపూర్ణమ్మగారు కొడుకు మంచం వున్న గదివైపు జాలిగ చూసుకున్నది!